# సృజన

## పోరంకి హేమప్రభాకర్

"అసలీ మగాళ్ళని షూట్ చేసి పారెయ్యాలి...ఛ...ఛ తల్చుకుంటేనే అసహ్యం వేస్తోంది...." హడావుడిగా లోపలికి వొస్తూ అంది సృజన! ఆమె చేతిలో రూబిక్ క్యూబ్ చాలా స్పీడ్‌గా మూవ్ అవుతోంది. ఆమె మైండ్ బాగోనప్పుడు ఇలా చేయటం ఆమె హాబిట్....

"వాట్ హేపెన్డ్..." అన్నాన్నేను ప్రశ్నార్థకంగా!

"కమలాదాస్ నీకు తెల్సుకదా... ఆమె రాసిన 'మైస్టోరీ' చదవి రివ్యూ రాస్తూ ఆమె ఫ్రీ థింకింగ్ స్త్రీ ఫ్రీడమ్ గురించి ఎనలైజ్ చేస్తూ... ఆమెతో యింటర్‌వ్యూ కూడా రాశాను... దాంతో గొప్ప రివల్యూషన్. అందరూ క్రిటిసైజ్ చెయ్యటమే విమర్శించటమే కాదు... అసహ్యంగా అసభ్యంగా మాట్లాడి ఛ... ఛ..."

"ఆ మాత్రానికే నిన్ను క్రిటిసైజ్ చెయ్యరే...యింకా ఏమైనా.." ఆగాను.

"బో డెరిక్ న్యూడ్ ఫోటోస్‌ని గొప్పగా తీసిన జాన్ బొడెరిక్ గురించి రివ్యూ రాసినందుక్కూడా.."

"అవును అది మన కల్చర్‌కి సంస్కృతికి నాగరికతకీ విరుద్ధం గనుక. తప్పకుండా విమర్శించాల్సిందే.." అన్నాను స్థిరంగా.

"ప్రభా! నువ్వుకూడా.." ఎంతో బాధపడుతూ అంది సృజన.

"యస్! మన సమాజం యింకా ఆ దశకు చేరలేదు... నువ్వు రాసింది తప్పకుండా సంచలనం రేకెత్తిస్తుంది. ఐ ఎప్రిషియేట్ యువర్ డైనమిక్ నేచర్. ఆ మాత్రానికి నువ్వు యిలా హర్ట్ అవకూడదు సృజనా.." అనునయించాను నెమ్మదిగా.

* * *

అప్పటిదాకా క్లబ్‌లో టేబుల్ టెన్నిస్ ఆడి మనస్సు బాగోక సరదాగా ఆవైపు నడుస్తున్నాను. యూనివర్శిటీ కాంపస్ నుంచి డౌన్‌కి... మనసులో యింకా అదే ఆలోచన.. అడిగితే ఏం రెస్పాన్స్ యిస్తుందోనని భయం... నా మాటకు విలువనిస్తుందని మరో నమ్మకం ....మోరోవర్ ఆమెకి రివల్యూషనరీ అయిడియాస్ అండ్ థాట్స్ ఉన్నాయి కనుక రెస్పాన్స్ పాజిటివ్‌గా వుంటుందని ఆశ.. పక్కనుంచి ఏదో వెహికిల్ దూసుకు వెళ్ళిన శబ్దం... ఆమెతో కల్సి జీవితాంతం నడువగలనా.. లాంగ్‌స్ట్రయిడ్స్ వేయగల డైనమిక్ నేచర్ ఆమెది. అంటే స్పీడ్ ఫ్రీ థింకింగ్...నాదెప్పుడూ స్లో థాట్... డ్రాస్టిక్ డెసిషన్ తీసుకోలేను...అసలు ఈ నిర్ణయం తీసుకోవటానికే చాలా కాలం పట్టింది. అదే నా వీక్‌నెస్. అయినా బెటర్ లేట్ దాన్ నెవర్. సో సో ఈ వేళ అడిగెయ్యాలి...అంతలో పరిచయమున్న గొంతు వినిపించింది.

"హల్లో ప్రభా! గుడ్ మార్నింగ్.." అంది సృజన లూనా ఆపుతూ!

"వాటీజ్ దేర్ గుడ్ ఇందమార్నింగ్" అన్నాను నవ్వుతూ.

'ఎవ్రితింగ్ ఈజ్ గుడ్...లెటజ్ మూవ్.. టు బీచ్...కమాన్..." కాదు అంటే తనూ నాతోపాటు నడుస్తుంది. అది నాకిష్టం వుండదు. ఆమె వెనక కూర్చుని ఏక్సలరేటర్ నొక్కింది. అదో గొప్ప ఫీలింగ్...

"ఎంత వరకు వచ్చాయి నీ రైటింగ్స్..." అది ఆమె వేసే మొదటి ప్రశ్న!

ఆమె నా కథల మొదటి రీడర్.. గొప్ప క్రిటిక్... నిర్మొహమాటంగా చాలాసార్లు తిట్టేంది ఏమిటీ ఈ వెధవ రాతలు అంటూ! అయినా చాలా ఎంకరేజ్‌మెంట్ యిస్తుంది. ఆమె చేతికి తగిలించుకున్న 'టేప్‌రికార్డర్‌లోంచి వెస్ట్రర్న్ మ్యూజిక్ వస్తోంది స్లోగా! రామకృష్ణా బీచ్‌లో ఆగింది లూనా! బీచ్‌వైపు నడిచాం యిద్దరం... గోలగోలగా వుంది. సందడిగా, జంటలు...జంటలు... ఎటుచూసినా జంటలు....కబుర్లు... నవ్వులు... మాటలు...ఆటలు...

"మైడియర్ రైటర్‌గారూ! ఇదిగో ఈ తరంగాల మృదంగం.."

ఈవేళ ఏమీ రాయలేను అన్నాను చిరునవ్వు నవ్వి.

"ఏం పాపం.." వేళాకోళంగా సృజన.

ఆమెకేం తెలుసు నా బాధ...

నో నో..అయ్ హేట్ దిస్ కైండ్ ఆఫ్ పాసివ్‌మూడ్... యిుషుడ్ రైట్ సంథింగ్..." అది ఆమె ఆజ్ఞ అని నాకు తెల్సు..

"జీవన రాగానికి రాణివి నీవే రాయని పాటకు పారాణివి నీవె...

అందని అనురాగపు వీణపై

నడయాడే సిరిమువ్వల వాణివి నీవె..."

నడచింది పాటగా! రాగంగా, సంగీత స్వరంగా, గంభీరంగా...

"ఫెంటాస్టిక్.." అంది చప్పట్లు కొడుతూ టేప్‌రికార్డర్ స్విచాఫ్ చేస్తూ...అప్పటిదాకా తెలియదు, ఆమె నా పాటను రికార్డు చేస్తున్నట్టు!

"ఎట్‌దిస్ అకేషన్ వుయ్ షల్ హేవ్ సమ్ జాలీ ఐస్‌క్రీమ్..." అంటూ రెండు తీసుకుని నాకు ఒకటి అందించింది....

"నీకో విషయం చెప్పనా.." అంది ముంగురులు సరి చేసుకుంటూ!

"నేనూ నీకో విషయం చెప్పాలని.." అన్నాను అదే సమయం అనుకుంటూ...

"ఓకే ప్రొసీడ్" అంది ఉత్సాహంగా..

"ముందు నువ్వే చెప్పు..." అన్నాను తడబడుతూ...

"ఈవేళ ఓ గమ్మత్తు జరిగింది... ఆఫీసు కెడుతున్నానా.. ఎవడో రోడ్డుమీద కూర్చుని ఏదో గీస్తున్నాడు. దగ్గరగా వెళ్ళి చూశా... ఓ మైగాడ్... ఎంత బ్యూటిఫుల్‌గా ఉన్నాయో అతని స్కెచెస్... అతి సునాయాసంగా గీస్తున్నాడు. నా బొమ్మకూడా గీసి యిచ్చాడు ఐదు నిముషాల్లో. డబ్బిస్తే తీసుకోలేదు... ఈ డబ్బు, ఈ కీర్తి, ఈ పేరు, ప్రతిష్టలు, ఈ స్ట్రగుల్ ఆల్‌ది సీజ్ ట్రాష్..అంటూ లెక్చర్ దంచాడు.." చెప్పటం ఆపింది సృజన...

"మళ్ళీ నీ డెయిలీ రిపోర్ట్‌కోసం కథ అల్లావా.." అడిగాను.

"ప్రామిస్! అతన్ని చూస్తే జాలేసింది.. పెరిగిన గడ్డం మాసిన బట్టలు...బట్ ఐ లైక్ హిమ్.." అంటూ నా చేతిలో చెయ్యివేసింది...

"ఈజిట్..."

"సరే నువ్వేదో చెప్తానన్నావ్.. చెప్పు..".

"జర్నలిస్టుగా ఇంటర్ వ్యూ చెయ్యడం నీకు హాబీ.. అయినా నేనే నిన్ను ఇంటర్‌వ్యూ చెయ్యాలని..."

"అయ్ హేవ్ నో అబ్జక్షన్.:."

"ప్రేమ అంటే..." అది నా మొదటి ప్రశ్న.

నా మాట పూర్తికాకముందే గట్టిగా నవ్వేస్తూ అరచేతిని అడ్డుపెట్టుకుంటూ... ఆ నవ్వులో ఆమె పయ్యెద వక్షస్థలంపై సరిస్తోంది.

"ఓహో ప్రేమ మీద వందలకొద్దీ నవలలు, కథలు రాసి ఒన్ షాట్ టు బర్డ్స్‌లా ఒకేసారి పేరూ, డబ్బూ సంపాదిస్తున్న ఓ ప్రముఖ రచయితగారూ ప్రేమంటే ఏమిటీ అని ఇప్పుడా ప్రశ్నించేది.. అయినా ఈలాంటి వెధవ ఆలోచన నీకే వచ్చింది.. లేక ఎవరి ప్రేమలో అయినా పడి.." అంటూ ఓరగా చూపు విసిరింది....

చటుక్కున తలెత్తి ఆమెవైపు చూశాను చురుగ్గా.

"ఆహ వేరే ఉద్దేశంకాదు.. అయినా అడిగావు కనుక నా అభిప్రాయం విను.. ప్రేమ అంటే ఒకళ్ళ నొకళ్ళు

**నాకు ప్రేమించటం తెలియదనీ, నాది ఒట్టిమట్టి గుండె అనీ, బండరాయి అనీ... నీవు నన్ను అంతే అర్థం చేసుకుంటే ఇట్స్ ఓకే! నిన్ను చూస్తే నాకు కోపం రావటం లేదు... జాలేస్తోంది........**



మోసం చేసుకోవడం, వంచించుకోవడం.. ఆల్ దటీజ్ ట్రాష్.. చాలా ఇంకా...''

''పోనీ, నా గురించి.....'' ఆగాను.

''అది ఇప్పుడు కొత్తగా చెప్పాలా..'' అంది చాలా ఈజీగా తీసుకుంటూ!

''ఊ...''

''అయ్ లైక్ యూ వెరీమచ్ ఎప్పటికీ నిన్ను అభిమానిస్తాను ఆత్మీయుడిగా మంచి స్నేహితుడిగా..'' అంది నా చేతిని తన చేతిలోనికి తీసుకొని మెత్తగా నొక్కుతూ!

''ఉత్త అభిమానమేనా..'' లోలోపల గుండె మూలుగుతోంది బాధగా...

''నువ్వలా అనుకుంటే అంతేనేమో...'' అంది.

''బట్ అయ్ లవ్ యూ..'' అన్నాను ఆకాశంకేసి తలను తిప్పుతూ..

''ఏం జోక్ చేస్తున్నావా..'' మళ్ళీ నవ్వుతూ అంది సృజన.

''నోనో నిజంగానే అడుగుతున్నా..''

''ప్రభా నీకేం పిచ్చి పట్టలేదుకదా...''

''యస్! ఇటీజ్ ఎ కైండ్ ఆఫ్ మాడ్‌నెస్..''

''సీ డియర్ ప్రభా! లవ్ ఈజ్ ది ట్రిక్ ఆఫ్ ది హార్ట్ టుఫూల్ దిమైండ్...'' అంది. మాటల సందర్భంలో ఓసారి లవ్ ఈజ్ సైలెంట్ మ్యూజిక్ అంది.. ఇప్పుడిలా అంటుందేం.. అదే మాట పైకి అన్నాను.

''సైలెంట్ మ్యూజిక్ అన్నాను తప్ప తెలుగుసినిమాలో లాగా భారీ డైలాగులు చెప్పలేదు...''

''సారీ సృజనా! దేవుణ్ణి నమ్మని నేను మొదటిసారిగా సూపర్ హ్యూమన్ పవర్ ఎక్జిస్ట్ అవుతుందని నమ్మాను నీ కళ్ళని చూసినప్పుడు...''

''టీనేజ్‌లో ఉన్న అమ్మాయి, అబ్బాయి ఆకర్షణలోపడి అదే ప్రేమ అనుకుని తప్పటడుగులు వేసే వాళ్ళలా ఏమిటీ పైత్యం..'' చిరాకు పడింది సృజన!

''నీకు అభ్యంతరం లేకపోతే నిన్ను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను..'' పగలబడి నవ్వుతోంది. విరుచుకు పడే కెరటాల్లా.. పైట జారిపోయి.. ఉఛ్వాస విశ్వాసాలాకు ఎగిరిపడే వక్షోజాలు...

''ప్రభా ఈ మారేజ్ అనేది ఫ్రీడమ్‌ని రిస్ట్రిక్ట్ చేసి లైఫ్‌ని నారో చేస్తుందని నా బిలీఫ్! ఒకళ్ళ సొంత ప్రాపర్టీలా ఉండటం ఒకళ్ళ ఆజ్ఞల్ని పాటించడం నాకిష్టంలేదు..'' సిన్సియర్‌గా నిర్మొహమాటంగా చెప్పింది సృజన.

''నో! సృజనా! ఇటీజ్ ఎ బయలాజికల్ నెసెసిటీ..

జీవితానికి పరిపూర్ణత స్త్రీత్వంలోంచి...'' కన్విన్స్ వెయ్యాలని నా తాపత్రయం.

''మాతృత్వం పేరు చెప్పి స్త్రీజాతిని అణగదొక్కింది మీ మగజాతి. మగవాడి దాసిలా వంటింటి కుందేలులా మగాడి కాలికింది చెప్పులా బతకాల్సిన ఖర్మ పట్టింది స్త్రీకి ఈనాడు..'' అలాంటి విషయానికొస్తే ఆమె వాగ్ధాటికి హద్దుండదు. ఆవేశంగా ఉద్వేగంగా గంభీరంగా అనర్గళంగా మాట్లాడగలదు.

''అయినా మాతృత్వానికి మారేజ్ చేసుకోవాలా...'' ప్రశ్నతో సీరియస్‌గా చూసింది నా వంక! ఎగిరే కెరటాలు ఒకసారి ఆగినట్టు బీచ్ అంతా ప్రశాంతంగా ఉన్నట్టు!

''కాకికేం తెల్సు సైకో ఎనాలిసిస్ అన్నాడు శ్రీశ్రీ...'' దెబ్బ కొట్టాను...

''అంటే నాకు ప్రేమించడం తెలియదనీ నాది ఒట్టి మట్టిగుండె అనీ బండరాయి అనీ.. నీవు నన్ను అంతే అర్థం చేసుకుంటే ఇట్స్ ఓకే.. నిన్ను చూస్తే నాకు కోపం రావటంలేదు.. జాలేస్తుంది.. ఐ పిటీయూ ప్రభా!..''

నో.. నో... అదికాదు సృజనా..''

''నువ్వు నన్ను ప్రేమించడంలేదు. సెక్స్‌తప్ప స్త్రీ పురుషుల మధ్య ఏమీ ఉండదనే ఈ సమాజం అంటే నా కసహ్యం.... నాకు తెల్సినంత వరకూ స్త్రీ పురుషుల మధ్య ఇన్‌ఫైనట్ నంబర్ ఆఫ్ పర్మటేషన్స్ అండ్ కాంబినేషన్స్ ఆఫ్ ఫీలింగ్స్ అండ్ రిలేషన్స్ ఎక్సిస్ట్ అవుతాయని నా విశ్వాసం.. వాటికి ప్రేమ, అభిమానం, స్నేహం, ఆకర్షణ, ప్లేటోనిక్ లవ్, లైకింగ్ వగైరా పదాలు సాటిరావనీ వీటన్నింటినీ మించి...'' ఇంకా చెబుతోంది.

నేనేమీ చెప్పలేదు సృజనా.. నాకు తెల్సింది. నేను జీవితంలో చేసిన మొదటి తప్పు ఒక్కటే.. అదే నిన్ను ప్రేమించడం...''

''ప్రభా! చలం రచనలు చదివి ఇన్‌స్పైర్ అయి డి.హెచ్.లారెన్స్‌ని ఆకలింపు చేసుకుని, బెర్ట్రాండ్ రసెల్ మారేజ్ అండ్ మోరల్స్‌ని ఆంధ్రీకరించి తెలుగు సాహిత్యాన్ని గొప్పమలుపు తిప్పిన నువ్వు ఇంత బేలగా ఇంత వంగిగా మాట్లాడితే నా కసహ్యం కూడా...'' ఆవైపు తిరిగి కూర్చుంది...

''నేనే ఓడిపోయాను కాదు కాదు నువ్వే గెలిచావు సృజనా...'' అన్నాను భారంగా.

* * *

వెల్‌కమ్ ప్రభా! వెల్‌కమ్..'' అన్నట్టు ఆహ్వానిస్తున్నట్టు రూమ్‌నిండా పుస్తకాలు.. అదే మొదటిసారి ఆమె రూమ్‌కి వెళ్ళటం.. టేబుల్‌పై చిందరవందరగా పడివున్న మాగ్‌జైన్స్.. ది ఎకనిమిస్టు, వుమన్ ఎరా, ఈవ్స్ వీక్లీ, మెయిన్ స్ట్రీమ్, రీడర్స్ డైజెస్టు ఇంకా ఇంకా ఆ ప్రక్కగా షెల్ఫ్‌లో ఇరెగ్యులర్‌గా సోమర్‌సెట్‌మామ్, జాకీ లండన్, ఆర్థర్ హెయిలీ, వాల్ట్ డిస్నీ, బెర్ట్రాండ్ రస్సెల్ బెర్నార్డ్‌షా, లారెన్స్, హెచ్‌జివెల్స్, ఇర్వింగ్‌వాలిస్, చలం, శ్రీశ్రీ, రావకొండ, వాసిరెడ్డి, యద్దనపూడి ఇత్యాదుల పుస్తకాలు గోడలకి పెయింటింగ్స్ ఇంకా మధ్యలో రవిశంకర్, శ్రీశ్రీల బొమ్మలు వ్రేలాడుతూ...

''హల్లో! ప్రభా ఎంతసేపయింది వచ్చి. ఊ... ఈ కుర్చీ తుడుస్తాను. ఇందులో కూర్చో...'' అంటూ డర్టీగా ఉన్న చెయిర్‌ని తుడిచింది.

''ఇప్పుడే అవునూ! నువ్వు శ్రీశ్రీ ఫాన్వా...'' అడిగాను ఉత్సాహంగా!

''ఏం కాకూడదా! మీలా ప్రేమకథలు, కన్నీళ్ళు, స్త్రీలు, సెక్సూ అనటంతప్ప ఏనాడైనా...'' 'ఏడవ కండేడవకండి వస్తున్నాయి జగన్నాథ రథచక్రాల్'.. అంటూ ఎవరినైనా ఓదార్చారా..'' మాటల్లో గెలవడటం కష్టమే...

''లీవిట్ సృజన.. ఏమిటి విశేషాలు..'' మాట మారుస్తూ అన్నాను.

''ఊ ఇదిగో రూబిక్స్ క్యూబ్ దీంతో ప్లే చేస్తూండు ఏదో ఒక ఫేస్ జస్ట్ ఫైవ్ మినిట్స్‌లో ఒక కలర్ వచ్చేలా చెయ్యి. అలా చేస్తే నీకో బహుమతి ఓకే..'' అంది లోనికి వెడుతూ..

''ఓకే..''

ఎన్నోసార్లు ఆడాను ఎందరినో ఓడించా... ఇదేమిటి అసలు రంగులు కలవటంలేదు. ఇంతలో ఎవరో వచ్చినట్టు అలికిడి. ఎదురుగా చూసిన గడ్డంతో తీక్షణమైన కళ్ళతో పదునెక్కిన చూపులతో కొనదేరిన ముక్కుతో నిటారుగా నిలబడి —

''మీరు...'' ఆగాను అర్థోక్తిగా!

''ప్రొసీడ్.. మీ ప్రయత్నంలో మీరుండండి...'' అంటూ నిష్క్రమించాడు.

''ఓ! లాస్ట్ ఓడిపోయావ్! అయినా బహుమతి బహుమతే...'' అంటూ హార్లిక్స్ కలిపిన పాలు ఇచ్చింది. ఆమె వెనకే మరో ఆకారం ఇదేమిటబ్బా సృజనకి తండ్రిలేదు.. పెళ్ళి అసలు ఇష్టంలేదని చెప్పింది. అన్నా చెల్లెళ్ళు లేరని తనే చెప్పింది. ఎవరై ఉంటారు చెప్మా

''సృజనా ఈయన మీకు..'' అర్థోక్తిగా ఆగాను.

''అతి సామాన్యమైన ప్రశ్నవేశావ్ ప్రభా. అయినా మీట్‌మై అంకుల్ ప్రశాంత్. గుడ్ ఆర్టిస్ట్ అంతకుమించి గుడ్ ఫ్రెండ్ పెద్దగా మాట్లాడడు, ఆల్‌మోస్ట్ స్పెక్టేటర్‌గా మిగిలిపోతాడు ఏం అంకుల్..''

అవునన్నట్టు తలవూపాడు ప్రశాంత్.

''అయామ్ ప్రభాకర్..'' మర్యాదగా అన్నాను.

''నోనో హిఈజ్ ప్రభాకర్ ది గ్రేట్ రైటర్ యూ నో...'' అంది సృజన ప్రశాంత్‌కి నన్ను పరిచయం చేస్తూ.

'' మీ పెయింటింగ్ చూసే అదృష్టం కలిగిస్తారా..'' అడిగాను.. ముగ్గురం అతని స్పెషల్ రూమ్‌లోకి నడిచాం.. ఆశ్చర్యం.. థ్రిల్లింగ్..

''సృజనా! నువ్వు మోడలింగ్..''

''ఏం! అంత బ్యూటిఫుల్ గర్ల్‌ని కాకపోవచ్చు. బట్ హి హిమ్‌సెల్ఫ్ రిక్వెస్టెడ్.. కాదనలేకపోయాను. అవ్నట్టు ఎలా ఉన్నాయి..'' అడిగింది. కాజువల్‌గా ఆమె హిమాలయాలంత ఎత్తు ఎదిగినట్టు అనిపించింది.

''ఓహ్! ఎక్సలెంట్ కంటితో చూసి ఆవందించాలి తప్ప మాటల్లోకి మార్చలేం సృజనా'' అన్నాను. ప్రశాంత్ సృజనల క్లోజ్‌నెస్‌కి నాలో కించిత్తు జెలసీ పొడచూపి అది పెరిగి పెద్దదై ప్రళయానికి దారి తీయకముందే... ''ఇంక నే వెడతాను సృజనా...'' అన్నాను.

''ఏం ఇది హెల్‌లా ఉందా.. సిట్‌డవున్..'' అంటూ తనే కూర్చోబెట్టింది. టేప్ రికార్డర్ ఆన్ చేసింది... అదే... అదే స్వరం వింటే.. నాలో నిద్రించే కళా హృదయం ఒక్క ఉదుటునలేచి ఈ అనంత దిగంతాల్లో పురివిప్పి నాట్యం చేస్తుంది. హృదయంలో వేయివీణలు ఒక్కసారిగా మ్రోగినట్టనిపిస్తుంది...'' ఒకసారి అయ్




దూరం

రవి, ప్రసాద్ కలిసి బజారుకెళ్తుంటే ''మీరిద్దరూ బంధువులా—'' అడిగాడు ఒకాయన.

''అవును'' ''దూరపు'' బంధువులం — పధ్నాలుగు మంది అన్నదమ్ముల్లో నేను మొదటివాడ్ని — వీడు చివరివాడు'' — అన్నాడు రవి.

—జోకర్ (హైదరాబాద్)





## పంపకం

పెద్ద ఇల్లూ, పొలం, నగలూ వగైరాలుకలిసి ఉన్న ఆస్తిని ఇద్దరు అన్నదమ్ముల మధ్య పంచాల్సివచ్చింది ధర్మారావుకి.

బాగా ఆలోచించి ధర్మారావు "ఇద్దరిలో ఒకరు ఆస్తిని రెండు భాగాలుగా విభజించండి. రెండోవారు ముందుగా కావలసిన భాగాన్ని ఎంచుకోండి—" అంటూ తెలివిగా తప్పుకొన్నాడు.

—జోకర్ (హైదరాబాద్)

హేట్ రవిశంకర్ అని అంది.. మరి ఇలా ఇదేమిటి?...

"ఏమిటీ రవిశంకర్‌ని హేట్ చేసే సృజనాకి ఇదేం పోయేకాలం..." అని అనుకుంటున్నావా.. నేను మనసులో అనుకుంది తనే బయటికి అనేసింది...

"నోనో అది కాదు..." ఏదో గొంతులో అడ్డుపడినట్టు..

"ఇట్స్ ఓకే.. జర్నలిస్ట్‌కి హృదయం ఉండదు.. బండరాయితప్ప.. అంటూ దెప్పిపొడిచావుగా.. ఇది విను" అంటూ మరో టేప్ ఆన్‌చేసింది...

ఓ మైగాడ్.. బిస్మిల్లా షహనాయి.. ఎక్సలెంట్ రికార్డ్.. ఆ తర్వాత సుబ్బలక్ష్మి కర్నాటక సంగీతం... నాజియాహసన్ "ఆప్ జెయిసా కోయి.." ఇవన్నీ విన్నాక నాకే సిగ్గనిపించింది...

"జస్ట్ ఎ మినిట్.. నీకో ఇంటరెస్టింగ్ కథ చెప్పనా.."

"జర్నలిస్టుకి కథలల్లడం మూమూలేగా.. బిగిన్..." అన్నాను వెక్కిరింపుగా.

"అక్కడికి నువ్వేదో ఈ సమాజాన్ని ఉద్ధరిస్తున్నట్టు ఫోజు.. అది సరే నీకో సెన్సేషనల్ న్యూస్.. బీతోవెన్ మీద రీసెర్చి చేసి వక్కటి ఆర్టికల్ తయారుచేశా.. అతని హోమో సెక్సువల్ ఎఫైర్స్ గురించి.."

"ఆల్ దటీజ్ ట్రాష్.. అతనిమీద బురద జల్లే ప్రయత్నం చెయ్యకు.." అన్నాను చాలా కోపంగా.

"పీ దిస్ 'ది మూన్ లైట్ సనోటా'... బీతోవెన్ సెక్రటరీ సిండ్లర్ రాసింది. ఇది చదివాక చెప్పు నీ అభిప్రాయం.." అంటూ పుస్తకాన్ని నా కందించింది.

"మళ్ళీ నువ్వే గెలిచావు సృజనా.." అంటూ పుస్తకాన్ని అందుకున్నాను...

* * *

అప్పటికే రాత్రి పది దాటుతోంది.. సన్ అండ్ సీకి వెళ్ళా.. టేబుల్ దగ్గరికెళ్ళి కూర్చున్నా.. అప్పుడే స్టేజ్ ల్యూమినస్ అయింది. మిస్ జుంజుం ప్రత్యక్షం. కాబరే డాన్సర్ వంపుల్ని చూస్తూ..తలైనా తిప్పకుండా.. ఫస్ట్ రవుండ్ పూర్తయింది.... ప్రక్కకి చూశా..

"నువ్వా.. సృజనా.." ఆశ్చర్యం నా కళ్ళలో.

"ష్..." సైగచేసింది సృజన.

మిస్ వోల్కానో డాన్స్ చేస్తోంది. జాజ్ పీక్ స్థాయి కెడుతోంది.

ట్రంపెట్స్ మోగుతున్నాయి.

"అయ్ షల్ గో.." అన్నాన్నేను.

తనూ వెనకాలే వచ్చింది. లూనా బయటికి తీసింది. ఇద్దరం నడుస్తూ..

"నువ్వెందుకొచ్చావ్.. ఇది రెగ్యులరా.." నేనే ప్రశ్నించా మొదటిగా!

"అదే ప్రశ్న నిన్నూ అడుగుతున్నాను." అంది సృజన.

"ఓకే! కేబరే డాన్సర్ గురించి కథ రాయాలనిపించింది... జస్ట్ థీమ్ కోసం..."

"అంతేనా లేక నరాలు వేడెక్కి..."

'ఛఛ అదేంకాదు..."

"నువ్వు హిపోక్రిట్‌వి.. యు ఆర్ ఎ గ్రేట్ హిపోక్రిట్... నేను మిస్ వోల్కోనోతో ఇంటర్‌వ్యూ కోసం వచ్చాను.." తిట్టింది నన్ను...

"మరి చెయ్యలేదేం.."

"నీతో సీరియస్‌గా మాట్లాడాలని.." కొంచెం సీరియస్‌నెస్ ధ్వనించింది..

"జోక్ పేల్చావా.. సీరియస్‌నెస్సా... నీ కదంటే అసహ్యం కదా.."

"ప్రభా! మొదటిసారిగా నాకు ఏడుపొస్తోంది..."

"నువ్వు ఏడవటం అంటే అది ప్రళయాన్ని సూచిస్తుంది. మండే వేసవిలో ఉప్పెన రాకూడదు.. కన్నీళ్ళూ ప్రేమలు అంతా ట్రాష్ అనే నువ్వు.. ఛ ఛ డోన్ట్ బి సిల్లీ.." సముదాయించాలని వెర్రి ప్రయత్నం...

"సిల్లీ కాదు ప్రభా! నిజంగా నాకు ఆంధ్రభూమి వీక్లీ పబ్లికేషన్స్‌లో సబ్ ఎడిటర్‌గా జాబ్ వచ్చింది..." అని చెబుదామనుకుంది... కాని చెప్పలేక అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ నా చేతికందించింది... స్ట్రీట్‌లైట్ వెలుగులో చదువుతున్నప్పుడు సముద్ర కెరటాలు కట్టలు తెంచుకుని రామకృష్ణా బీచ్ దాటి విశాఖ ఊళ్ళోకి వస్తున్నట్టు ఫీలింగ్...

"అయ్ విష్ యు ఆల్ ది సక్సెస్... సృజనా.."

ఆమె చేతిని నా చేతిలోకి తీసుకుంటూ అన్నాను. నా అరచేతిని ఆమె సుతారంగా ముద్దుపెట్టుకుంది...

"సృజనా బీచ్ కెడదాం.." అన్నాను.. ఇద్దరం కూర్చున్నాం ఇసకలో! లైట్‌హౌస్.. ఎర్రటి దీపం ప్రతి నాలుగు సెకనుల కొకసారి వెలుగుతూ...

"సృజనా హఠాత్తుగా ఈ డాల్ఫిన్స్‌నోస్‌కి రెక్కలొచ్చి ఎగిరిపోతే ఇంక విశాఖ సంగతేమిటి? అలా ఉంది నా పరిస్థితి.."

కబుర్లు.. కబుర్లు.. గంటలు.. నిముషాలు.. సెకనులు... కబుర్లు.. ఆమె లూనాపై నగరం అంతా విహారం.. ఆమె ముందు నేను వెనక:. కాన్వొకేషన్ థియేటర్‌కి, జగదాంబా జంక్షన్‌కి, హిందూ రీడింగ్ రూమ్‌కి, లాసన్స్ బేకాలనీకి, తిరిగి డాక్ యార్డ్‌కి.. ఆ చిక్కటి చీకటిలో తిరిగాం.. కబుర్లు చెప్పుకుంటూ.. అర్ధరాత్రి ఒంటిగంటకి నా రూమ్‌కి చేరుకున్నాం...

నేను బాతింగ్ ముగించాను. ఆమె కూడా బాతింగ్ ముగించింది.

"సృజనా.." అంటూ ఆమెని సమీపించాను.


"నీకేం కావాలి ప్రభా.." అన్నట్టు ఆమె చూపులు..

"నువ్వే కావాలి..." అది నా పెదవుల సమాధానం..

"ఊ.." చలించకుండా నిర్భయంగా నిటారుగా.. ఆమె ఉఛ్వాస, నిశ్వాసాలు స్పష్టంగా వినిపిస్తున్నాయి... ఆమెని మరింత దగ్గరికి లాక్కున్నాను.. సూటిగా ఆమె కళ్ళలోకి చూశాను. అదే సూపర్ హ్యూమన్ పవర్.. అంతే పెదవులపై సుతారంగా ముద్దిడి.. దూరంగా జరుగుతూ ఈ జన్మకిది చాలు నేస్తం.." అన్నాను కౌగిలినుండి విడిపోతూ..

అంతకుమించి ముందడుగు వేయలేవన్నట్టున్నాయి ఆమె చూపులు... మరి కొద్ది క్షణాల్లో ఆమె నిద్రాదేవి కౌగిట్లోకి జారుకుంది.

బెడ్‌ల్యాంప్ వెలుతురులో ఆమె ముఖంలోని అందాలు స్పష్టంగా అద్దంలా చెక్కిన శిల్పంలా.. అలా చూస్తూ



నిద్రలేకుండా రాత్రంతా గడిపాను.. సౌందర్యాన్వేషణ అంటే అదే కాబోలు.. ఆమె మోములోని అందాల్ని చూస్తూ గడిపాను..

ఎర్లీ మార్నింగ్ లేవగానే "ప్రభా! కళ్ళు ఎర్రగా ఉన్నాయేం.. నిద్ర పట్టలేదా.." అడిగింది సృజన.

ఏంచెప్పాలి? ఎలా చెప్పాలి? సాయంత్రం గోదావరి ఎక్స్‌ప్రెస్‌కి వెడుతున్నట్టు చెప్పి గబగబా లూనా మీద వెళ్ళిపోయింది.

* * *

అది వాల్తేరు రైల్వే స్టేషన్.. గోదావరి ఎక్స్‌ప్రెస్ బయలుదేరటానికి మరో పదినిముషాలు మాత్రమే టైముంది... అప్పటికే ఆమె కంపార్ట్‌మెంట్ ఎక్కి కూర్చుంది.. ఆమె చేతికి పాకెట్ అందిస్తూ —

ఇందులో నీకిష్టమైన బీథోవెన్ సింఫనీస్ అన్నీ రికార్డ్ చేసిన కాసెట్, ఇంకా దేవులపల్లి కృష్ణశాస్త్రి పాటలు కాసెట్... రవి శంకర్. సంగీతం.... అన్నీ ఉన్నాయి. ప్రతిపాటకీ మొదట నా వ్యాఖ్యానం మాత్రం ఉంటుంది..." అన్నాను.

సృజన మాత్రం ఏమీ మాట్లాడటం లేదు...

"లెటర్స్ రాస్తూండు.. జవాబు మాత్రం ఇవ్వలేను.. నీ సాంగత్యం నా హార్ట్‌లో వాయిడ్‌ని క్రియేట్ చేసింది.." అన్నాను బరువెక్కిన గుండెతో.

"నీ అంకుల్... ప్రశాంత్.." అడిగాను..

"చెప్పాను కదా..! అతను ఆర్టిస్టు. వెరీ సెన్సిటివ్ ఇక్కడికి వచ్చి ఈ సంఘటనను భరించలేడు. అందుకే రాలేదు.." అన్నట్టున్నాయి ఆమె చూపులు.

'టైమ్ అండ్ స్పేస్ మే కీప్ అజ్ ఎపార్ట్

బట్ యూ ఆర్ ఆల్వేజ్ ఇన్ మై హార్ట్ నా చూపుల సమాధానం.. గార్డు విజిల్ ఊదాడు.. సిగ్నల్ ఇచ్చారు...

సృజన టేప్‌రికార్డరు ఆన్ చేసింది.

"జీవన రాగానికి రాణివి నీవె
రాయని పాటకు పారాణివి నీవె
అందని అనురాగపు వీణపై
నడయాడే సిరిమువ్వల వాణివి నీవె
నయనమ్ముల గగనమ్ముల
సింగారపు తారకలె తారాడగా
చెలి చెక్కిలి నును సిగ్గుల
శ్రీకారపు చిరునవ్వులె పూయగా
పదము పదమున కదలి రావె
స్మృతి పథమ్మున
మనోరథమ్మున నిలిచిపోవె

కనుమరుగయ్యేంతవరకూ ఆమె చెయ్యిని, ఊపుతూనేవుంది. పాట రికార్డర్‌లో వస్తూనే ఉంది. అప్రయత్నంగా తల కుడివేపు తిప్పింది. ఎదురుగా అంకుల్ ప్రశాంత.. "సారీ సృజనా! నువ్వు లేందే నా కళ్ళకు విలువ లేదు.. నా కుంచెకు పనిలేదు.. నేను నీకేమీ కాకపోయినా నాలోని కళాకారుడికి ప్రాణానివి నీవే.. ఇలా నీతో రావడం తప్పయితే క్షమించు.." అతని చూపులకు అర్థం అది.. అని అర్థంచేసుకున్న సృజన పెదవులపై చిరునవ్వు మెరిసింది.....



## దూరం

లాయర్ ఓ సాక్షిని — "ప్రమాదం జరిగిన ప్రదేశానికి నువ్వు నలభై అడుగుల దూరంలో ఉన్నావని అంటున్నావు. అలాటప్పుడు నువ్వు ప్రమాదాన్ని సరిగ్గా చూశానని ఎలా అనుకొంటున్నావ్?" అంటూ ప్రశ్నించాడు.

"రోజూ నేను తొంభై మూడు మిలియన్ మైళ్ళ దూరంలో ఉండే, సూర్యుడ్ని చూడగల్గుతున్నపుడు నలభై అడుగుల దూరం చూడగల్గడంలో ఆశ్చర్యం లేదు!" తెలివిగా బదులిచ్చాడు సాక్షి.

—జోకర్ (హైదరాబాద్)